మంత్రి హరీశ్‌రావు పర్యటన విజయవంతం చేయాలి

• ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

హెలీప్యాడ్ కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్‌టౌన్,అక్టోబర్ 1: ఈనెల 4వతేదీన మక్తల్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేయడానికి వస్తున్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మక్తల్ పట్టణానికి సమీపంలో మంత్రి హరీశ్‌రావు హెలీకాప్టర్ ల్యాండ్ అయ్యేందుకు హెలీప్యాడ్, అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన అనంతరం నిర్వహించే బహిరంగ సభ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మక్తల్ పట్టణంలో 150 పడకల దవాఖాన, ఫైర్‌స్టేషన్ నిర్మాణాలకు మంత్రి భూమిపూజ చేస్తారన్నారు. అనంతరం నియోజక వర్గంలోని కృష్ణ మండల కేంద్రంలో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి ,హిందూపూర్, ఊట్కూర్ మండలం పులిమామిడి, నర్వ మండల కేంద్రం వద్ద నిర్మించిన కస్తూర్బాగాంధీ పాఠశాల, కళాశాల భవనాలను మంత్రి వర్చువల్‌గా ప్రారంభిస్తారని తెలిపారు. మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన భహిరంగ సభకు మక్తల్ నియోజక వర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గుప్తా, మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు గాల్‌రెడ్డి, శేఖర్, ఈశ్వర్‌యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలి

మాగనూర్, అక్టోబర్ 1: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన లక్ష్మీ యాదవ్ ప్రభుత్వం ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన గానుగ ఆయిల్ మిల్ ను ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఏపీఎం వనిత మాట్లాడుతూ మహిళా సమాఖ్య అధ్వర్యంలో పీఎంఎఫ్ఎంఈ ద్వారా మంజూరైన యూనిట్‌తో లక్ష్మీయాదవ్ గానుగ ఆయిల్ మిల్ ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, జెడ్పీటీసీ వెంకటయ్య పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, కృష్ణయ్య, సిద్దప్ప, పవన్, మహిళా సంఘం సభ్యులు, సీసీ గంగాధర్, రుక్మిణీ పావని తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన గౌడ్లు

మహబూబ్‌నగర్‌కు తరలి వెళ్తున్న గౌడ్లు

హన్వాడ, అక్టోబర్ 1 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అదివారం నిర్వహించిన గౌడ సంఘం ఆత్మీయసమ్మేళనానికికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి గౌడ్లు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా జిల్లా గౌడ సంఘం భవనం శంకుస్థాపన చేసిన తరువాత గౌడ్లతో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొంటారని వారు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, హన్వాడ గ్రామ అధ్యక్షుడు మాధవులుగౌడ్. సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బాలాగౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్యగౌడ్, నాయకులు ఖాజాగౌడ్, సుదర్శన్ గౌడ్, బాలరాజ్, శేఖర్, సంతోశ్, శ్రీనివాసులు, రాముగౌడ్ పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

- **అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు**
- **కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

పార్టీలో చేరినవారితో కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

మద్దూర్ (కొత్తపల్లి) అక్టోబర్ 1: ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలవారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని పల్లెర్ల గ్రామంలో రూ. 10 లక్షలతో చేపట్టనున్న రోడ్డు, రూ. 3 లక్షలతో మసీద్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని షా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెదిరిపాహాడ్ గ్రామానికి చెందిన కాంగెస్, బీజేపీకి చెందిన 60మంది కార్యకర్తలు మాజీ ఎంపీటీసీ శ్రీను ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడ్తున్న అభివృద్ధిని చూసి నేడు యావత్ దేశ ప్రజలు తెలంగాణ వైపు చూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ కు మూచ్చటగా మూడోసారి అధికారం అప్పగిస్తారన్నారు. కార్యక్రమంలో కొస్గి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరారెడ్డి, నాయకులు శివకూమార్, వీరేశ్‌గౌడ్, సర్పంచ్ బలప్ప, ఉప సర్పంచ్ మణివర్ధన్‌రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ భీంరెడ్డి, నాయకులు మహిపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సతీశ్‌గౌడ్, పాపిరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్‌ఉన్ నబీ ర్యాలీ

మక్తల్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్ అర్బన్, అక్టోబర్ 1: మక్తల్ పట్టణంలో ఆదివారం ముస్లింలు మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ పురవీదుల గుండా కొనసాగింది. సీఐ రాంలాల్, ఎస్సై పర్వతాలు అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లీం నాయకులు జంషేర్, షాలం, అన్వర్, మంజూర్, రజాక్, ఇస్మైల్, వసీం, మజర్, నబీ, జుబేర్, రసూల్, బాబా తదితరులు పాల్గొన్నారు.

పేట పట్టణంలో...

నారాయణపేట టౌన్, అక్టోబర్ 1: మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని ముస్లీంలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని లాల్‌మసీద్ నుండి ముస్లీంలు వివిధ వాహనాలలో పట్టణంలోని ప్రధాన విధుల గుండా బువ్వమ్మ గుట్ట వరకు ర్యాలీ(జులూస్) నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ముస్లీంలకు వివిధ ప్రాంతాల్లో మత పెద్దలు పండ్లు, పండ్ల రసాలు పంపిణీ చేశారు. బువ్వమ్మ గుట్ట వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు.

ధన్వాడలో...

ధన్వాడ, అక్టోబర్ 1 : మండల కేంద్రంలో ముస్లింలు జామా మసీద్ నుంచి గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భాంగా వారు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త వచనలు పాటించాలి , ముస్లీంలు పవిత్రంగా రంజాన్, బక్రీద్, మీలాన్-ఉన్-నబీ పండుగలు జరుపుకోవాలని సూచించారు. కార్యాక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

పేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

విద్యాభివృద్ధి కమిటీ ఎన్నిక

ధన్వాడ, అక్టోబర్ 1: మహాత్మ జ్యోతిరావు పూలే విద్యాభివృద్ధి సంస్థ మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షుడుగా రాఘవేందర్ నాయుడు, ఉపాధ్యక్షులుగా ఎలిగండ్ల వెంకటేశ్, రాజు, రవియాదవ్, శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా కురువ నవీన్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాస్ నాయుడు, కొండన్న, ప్రచార కార్యదర్శులుగా సత్యనారాయణగౌడ్, ఆనంద్, రవి, ఖాసీం, భాస్కర్, సయ్యద్ తదితరలను ఎన్నుకున్నారు.

నేడు సిరాచుక్క పుస్తకావిష్కరణ

జడ్చర్లటౌన్, అక్టోబర్1 : కవి, రచయిత విలుగొండ జానకిరాములుగౌడ్ రచించిన సిరా చుక్క పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం జడ్చర్లలోని ప్రేమ్‌రంగా పంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షురాలు పద్మలిలా ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పుస్తకావిష్కరణ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో సాహిత్య అభిమానులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బాలానగర్, అక్టోబర్ 1 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 పదో తరగతి విద్యార్థులు ఆదివారం మం డల కేంద్రంలోని కోట్ల జనార్ధన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లోఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి మదుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు పాఠాలు భోదించిన ఉపాధ్యాయులు సత్యనారాయణ, రాంచందర్‌రావు, శాంతకుమారి, ముత్యాలు, గోపాల్‌రావుని పూర్వ విద్యార్థులు శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హరికిషన్, యాదయ్య, శేఖర్, మేఘనాథ్, జానకి, సరిత, సంధ్య, రజిని, తదితరులు ఉన్నారు.

అ'పూర్వ'సమ్మేళనం

ఊట్కూర్, అక్టోబర్ 1: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1975-76 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఆత్మీ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో స్థిరపడిన వారు సుమారు 48 ఏళ్ల తర్వాత మళ్లీ అదే బడిలో కలుసుకుని పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను సత్కరించారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోవిందప్ప, పూర్వ విద్యార్థులు ఎల్కోటి జనార్దన్‌రెడ్డి, నీల్‌రాజ్, మనోహర్ రావు, గోపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, గొల్ల కిష్టప్ప, నారాయణ, చిన్న సాయిలు గౌడ్, రాముగౌడ్, హరిసర్వత్తమాచారి, విజయ్‌కుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్నా పూర్వ విద్యార్థులు

నేడు పాలమూరు సాహితీ అవార్డు ప్రదానోత్సవం

పాలమూరు, అక్టోబర్ 1: తెలుగు సాహిత్యరంగంలో విశేషకృషి చేస్తున్న కవులకు గత పన్నెండు సంవత్సరాలుగా పాలమూరు సాహితి కవితాసంపుటాలకు పురస్కారాలను అందజేస్తున్నదని పాలమూరు సహితి అధ్యక్షుడు డా.భీంపల్లి శ్రీకాంత్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. 2022 సంవత్సరానికి గాను ప్రముఖ కవి డా.బెల్లి విద్యాదర్‌రావు రచించిన అంతరంగపు భాషా కవితాసంపుటి ఎంపికైన సందర్భంగా పురస్కారం జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాలలోని కాళోజీహాల్‌లో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రముఖ కవులు,రచయితలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.